మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. మనితేజ్ సంపటి : 2 సంచిక : 316 మంగళవారం సెప్టెంబం 9 2025, పేజీలు - 4 వేల : 2/-

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

టీవీ4తెలుగు//అక్బర్ పేట భూంపల్లి:అక్బర్ పేట భూంపల్లి మండలంలోని జర్నలిస్టులను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగలి ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. జర్నలిస్టుల డే పురస్కరించుకొని ఆదివారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు జర్నలిస్టులకు చేనేత టవల్స్ తో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను అనునిత్యం తెలుసుకుంటూ ప్రజా ప్రభుత్వాలకు అందజేయడం జర్నలిస్టు పాత్ర కీలకమైనదని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు కాకి కొండల మాదిగ.ఎం ఎస్ పి అధ్యక్షులు జి డిపల్లి రాజశేఖర్ మాదిగ.మాట్లాడుతూ,అన్ని పార్టీలలో భాగంగా మాదిగలకు అవకాశం కల్పించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూర్చేలా జర్నలిస్టులు చూడాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాకి కొండల్ మాదిగ. ఎంఎస్పి మండల



అధ్యక్షులు జీడిపల్లి రాజశేఖర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి. సీనియర్ నాయకులు లింగల గల పరశురాములు మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి బొట్ల మోహన్ మాదిగ. రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి

టీవీ4తెలుగు//చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం,జనగామ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జాతీయ మాల మానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్,పిలుపుమేరకు జనగామ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరా%శీ% వెంకటేష్, ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ,హాజరై మాట్లాడుతూ! తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ చూపి అణిచి వేస్తున్న తీరు జీవో తొంబై తొమ్మిది తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో తొంబై తొమ్మిది ఈ జీవో తక్షణమే జీవో ఉపసంహరించుకోవాలని క్యాంపు కార్యాలయంలో జాతీయ మాల మహానాడు తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగినది రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో తొంబై తొమ్మిది వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు ఇరవై రెండు నుంచి తగ్గించాలని అదేవిధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని సహించదులేదని హెచ్చరించారు.దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో



ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు మల్యాల బాల నర్సయ్య, జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు గద్ద సాయికుమార్,సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్,జనగామ పట్టణ అధ్యక్షులు గునిగంటి నరేష్,బచ్చన్నపేట మండల అధ్యక్షులు తమ్ముడి మహేందర్ ,మండల నాయకులు చిలుముల విజయ్ భాస్కర్,చేర్యాల మండల నాయకులు మద్దూరి కనకయ్య,పల్లె హరీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి..

**-కనీస మద్దతు ధర క్వింటాలుకు పదివేల డేబై ఐదు రూపాయలు ప్రకటించాలి.**

**-పత్తి రైతులను నట్టేట ముంచుతున్న మోడీ రైతు వ్యతిరేక విధానాలను ఖండించండి.**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో..**



టీవీ4తెలుగు//చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దిలీప్ నాయక్ కి పత్తి రైతుల పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతులను అన్ని విధాల ఆదుకుంటాం రైతుల కష్టాల్లో అడ్డుగోడగా నిలుస్తాం అని ప్రగల్ బాలు పలుకుతూనే భారతదేశంలోని అరవై లక్షల కుటుంబాల పత్తి సాగు చేసే రైతులను నట్టేట ముంచే పత్తి రైతులకు వ్యతిరేకమైన చర్యలు చేపడుతున్నాడని వెంటనే ఈ విధానాన్ని మానుకోవాలని ఇప్పటికే పత్తి సాగు చేస్తున్న రైతులు నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తోను మరియు వాతావరణం అనుకూలించక, గిట్టుబాటు ధర లేక, పంటకు పెట్టిన పెట్టుబడి తిరిగి రాక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీరిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వము నరేంద్ర మోడీ అనేక వాగ్దానాలు పలుకుతూ ఏ ఒక్కటి ఆచరణలోకి తీసుకురాకుండా విదేశీ మార్కెట్ నుండి పత్తిని దిగుమతి చేసుకునే దాని శుంకాలను తగ్గించి పత్తి దిగుమతికి మరింత సరళ తరం చేస్తున్నాడని విదేశీ పత్తి భారతదేశానికి దిగుమతి కావడం వల్ల స్వదేశీ పత్తి రైతులు పండించే పత్తికి డిమాండ్ లేకుండా పోతుందని కనీస మద్దతు ధర దిగుబడి ఖర్చులపై యాభై చెల్లించాలని స్వామినాథన్ కమిషన్ ప్రకటించిన ప్రకారంగా ప్రతి కింటాలుకు 10075 రూపాయలు మద్దతు ధరను ప్రకటించడంలో మోడీ ప్రభుత్వం సానుకూలంగా లేదని, గిట్టుబాటు ధర లేక పెట్టుబడి ఖర్చులు అధికమై అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతుల కుటుంబాలను ఆదుకోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఇరవై ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి ఇవ్వాలని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి కొనుగోళ్ళు చేపట్టి కొనుగోలు చేసిన ఎనిమిది గంటల్లోపు రైతులకు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పత్తి రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మోడీ ప్రభుత్వం పత్తి రైతుల పట్ల అనుసరిస్తున్న పత్తి రైతుల వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున పత్తి రైతులను , ప్రజలను చైతన్యం చేసి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి పోరాటానికి రైతులంతా చేయూతనిచ్చి పోరాటాల్లో భాగస్వాములు కావాలని పోరాటాల ఉధృతి తోటే మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేసే ఆస్కారం ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు మోకు ఇంద్రం,ఎన్. కనకయ్య,తుప్పతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం మీద మన్నుబొయ్యె... యూరియా కట్టలు పంపవేందయ్యా!

**తాళి తాకట్టు పెట్టి పెట్టుబడి పెట్టినం!... అప్పులు పుట్టెడు ఆదాయం కుండెడు!**

**దేవుడా! ఓ బస్తా యూరియా ఇవ్వవా...!**

**ప్రభుత్వ యూరియా ధర రూ. 260.... దళారు అగ్రిగోఏజెన్సీల దందా రూ. 500**

**యూరియా దొరకకపోతే.... ఉరే!లి**

**యూరియా కటకట... రైతులుకిటకిట!**

**పాసుబుక్కుల జిరాక్స్ చెప్పుల జోళ్ళు లైన్లు.... రైతుల అవుతున్నారు బెంబేలు!లి**

**రోజుల తరబడి సహకార పరపతి కేంద్రాల చుట్టూ తిరగలేము... ఇక పంటలు పండించలేము!ఓబ్లాక్ మార్కెట్లో యూరియా దందాలు... రాత్రికి రాత్రి దళారు ఏజెన్సీలు రహస్యంగా పంపిణీ**

టీవీ4తెలుగు// :నల్లగొండ జిల్లా నియోజకవర్గాలలో యూరియా కొరత. ఒకరోజు ముందు నుండి రైతులు అగ్రిగో ఏజెన్సీ దుకాణాలు మరియు ప్రభుత్వ పరపతి సహకార కేంద్రాల ముందు పడిగాపులు కాస్తున్న రైతులు. లైన్లో నిల్చోని నరకం అనుభవిస్తున్న రైతులు. పంట పొలాలను చూసి దిగులు చెందుతున్న రైతులు. దేవుడా! ఓ బస్తా యూరియా ఇవ్వవా అని రైతులు వేడుకుంటున్నారు. కేంద్రం మీద మన్నువయ్య! రైతు ఉసురు తాకి ఫోను, ఆకలి దప్పికలు మరచి లైన్ లో గంటల తరబడి ఎదురుచూసిన చివరికి మొండి చేయ కనపడుతుంది. ఇప్పటికే అప్పులు చేసి కౌలుకు పట్టిన భూములు సేద్యం చేసాము. భార్య తాళి తాకట్టుపెట్టి పెట్టుబడి పెట్టి దుక్కు దున్ని విత్తనాలు నాటినం అరకొర పంట చేనుకు అందించకపోతే పొట్ట గడవడం కష్టమైతది ఏం చేయాలో తెలియని పరిస్థితి అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వానకాలం పంటకు యూరియా సకాలంలో అందకపోతే అప్పులు పుట్టెడు.... ఆదాయం కుండడు!. నియోజకవర్గాలలో ఏ మండలంలో చూసిన రైతు ప్రజలు వ్యవసాయ కేంద్రాల వద్ద బారులు కట్టారు బోరుమంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తిట్టి ఆరిపోసుకుంటున్నారు. ఈ తిరుగుడు తిరగలేము అని రైతులు ఆవేదన చెందుతున్నారు. పాస్ బుక్ ల లైన్ హనుమంతుని తోకంత!. బ్లాక్ మార్కెట్లో అగ్నిగో అగ్రిగో ఫర్టిలైజర్స్ రహస్యంగా దందాల నిర్వహిస్తున్నారు. వారి రైతులకు మాత్రమే యూరియా అందిస్తున్నారు. పిచికారి పురుగుల మందు తీసుకుంటేనే యూరిఏ ఇస్తాం అని కరాకండి చేసుకుంటున్న దళారులు అని రైతులు ఆవేదనగా మాట్లాడుతున్నారు. యూరియా కోసం నిరీక్షణ ఇంకా ఎన్ని రోజులు